వైభవంగా బోనాలు







- మొక్కులు చెల్లించిన భక్తులు
- ఘనంగా పలహారం బండి, తొట్టెల ఊరేగింపు

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో శ్రావణ మాసం బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామంలోని అమ్మవారి ఆలయానికి భక్తులు ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్యంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలో నిర్వహించిన పలహారం బండి, తొట్టెల ఉరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కొలను వీరేందర్ రెడ్డి, ఆగం రాజు తదితరులు పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులకు నాయకులు, ప్రతినిధులు సన్మానించారు.



ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ జ్ఞానేశ్వర్



ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, కొలను హన్మంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రతినిధులు

'మన్‌కీ బాత్'ను వీక్షించిన ఎంపీ ఈటల రాజేందర్

సుభాష్‌నగర్: ప్రధాని మోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాంలో భాగంగా సూరారం డివిజన్ అధ్యక్షుడు కేశవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం షాపూర్ నగర్‌లోని ఉషోదయ టవర్స్‌లోని బీజేపీ కార్యాలయానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, వడ్డేపల్లి రాజు, సూరారం డివిజన్ల అధ్యక్షులు కేశవ్ యాదవ్, విజయేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఎం.ఎస్.వాసు, ప్రశాంత్‌రెడ్డి, జాల వెంకటేష్, సిద్ధార్థ, సరోజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్, కులాల బస్తీలో ఆదివారం రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం గంగా గౌరీ పూజలు, పుణ్యావచనం కంకణధారణ, విగ్రహ జలాధివాసం నవగ్రహ, మూల మంత్ర హోమం పూజల అనంతరం విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. అనంతరం మంగళ నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, బోనాలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్పొరేటర్ జగన్, రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని న్యూ రాజీవ్ గాంధీనగర్, వాంబే కాలనీల్లో ఆదివారం కార్పొరేటర్ జగన్ పాదయాత్ర నిర్వహించారు. స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, మంజీరా వాటర్ పైపులైన్లు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గణేష్, సాయిలు యాదవ్, మురళి, శ్యామ్, మౌనిక, శంకర్, సునీల్ రెడ్డి, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు ప్రయాణం!



రంగారెడ్డినగర్: కొందరు వాహనదారులు ఇతరులకు ఇబ్బందులు సృష్టిస్తూ రాకపోకలు సాగిస్తున్నారు.. ఆదివారం బాలానగర్ మీదుగా ఐడీపీఎల్‌కు ఓ ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి ఇనుప జాలిని తీసుకు వెళ్తుండగా సాక్షి కెమెరా క్లిక్‌మన్పించింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డులో ముందు, వెనుక వెళ్లే వాహనదారులను ప్రమాదవశాత్తు జాలి తాకినా, వారిపై జారిపడినా.. ప్రమాదం బారిన పడే ఆస్కారముంది. వెనుక వచ్చే వాహనదారులు ఒకింత అసహనానికి గురయ్యారు. ట్రాఫిక్ పోలీసులు ఇటువంటి వాహనదారులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

సమస్యలపై మాజీ ఎమ్మెల్యేకు వినతి



కూన శ్రీశైలంగౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

కుత్బుల్లాపూర్: సమస్యలు పరిష్కరించి ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం బాలయ్యనగర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం షాపూర్‌నగర్‌లోని నివాసంలో కలిసి సమస్యలు వివరించారు. ఎన్నో ఏళ్లగా నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సీహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్ట్ టెస్ట్

కుత్బుల్లాపూర్: కరాటే శిక్షణ ఆత్మస్థైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందని బూమ్స్ అకాడమీ మాస్టర్ కృష్ణ అన్నారు. ఆదివారం గాజులరామారం శిక్షణ కేంద్రంలో 'బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్' నిర్వహించారు. సుమారు 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి, ప్రగతినగర్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పరీక్ష నిర్వహించి ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్ లను ప్రదానం చేశారు.



మందకృష్ణమాదిగకు సన్మానం



కుత్బుల్లాపూర్: పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను ఆదివారం కొంపల్లి బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పెద్దబుద్దుల సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో సన్మానించారు. తన జాతి ఉన్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ అవిశ్రాంత పోరాటం చేస్తున్నారన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషంగా ఉందని సతీష్‌సాగర్ అన్నారు. ఆయన వెంట బీజేపీ మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

వారం రోజులు భాగవతం ప్రదర్శన



జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని పరశురాముని ఆలయంలో ఆదివారం నుంచి వారం రోజులపాటు భాగవతం ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రయాగ్ రాజ్, శాస్త్రి శాకంబరి ద్వేది మానస్ మంజరిలచే కార్యక్రమం కొనసాగుతుంది. ప్రతిరోజు 3 నుంచి సాయంత్రం 6:30 వరకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆదివారం సుమారు 50 మంది మహిళలతో కలశ పూజ ఊరేగింపుగా రింగ్ బస్తీలోని పలు ఆలయాల చుట్టూ తిరుగుతూ పరశురాముని గుడికి చేరుకున్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బాలానగర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం బాలానగర్‌లో బీజేపీ బాలానగర్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కిరణ్, రాజేశ్వరరావు, మహేందర్, కాంతారావు, మల్లారెడ్డి, నర్సిరెడ్డి, శివరంజని పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

ఎమ్మెల్యే వివేకానంద్



ఎమ్మెల్యేతో కాలనీవాసులు

కుత్బుల్లాపూర్: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కొంపల్లి మున్సిపల్ బ్యాంక్ కాలనీ వాసులు కలిసి సమస్యలు వివరించారు. అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, డివైడర్లకు మరమ్మతులు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 12 ఏళ్ల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. బ్యాంక్ కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిట్టు, ఆనంద్, ప్రవీణ్, అభిలాష్, కేవీఆర్, రామభద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కోలా వెంకటేష్

సుభాష్‌నగర్: సూరారం నార్త్ సిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కోల వెంకటేష్ ముదిరాజ్ ప్రతి ఏటా జరిగే తన పుట్టినరోజు, పెళ్లిరోజులను హంగు ఆర్భాటంతో కాకుండా సేవా కార్యక్రమాలతో చేస్తూ వస్తున్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని సూరారంలోని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తాను చదువుకున్న సూరారం గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 93 మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ పంపిణీ చేశారు. అదే విధంగా 150 మంది మహిళలకు చీరలు అందజేశారు. ఆదివారం ఉదయం మల్లారెడ్డి ఆసుపత్రి ముందు రోగులకు అల్పాహారం కుటుంబ సమేతంగా కలిసి పంపిణీ చేశారు. పుట్టినరోజు, పెళ్లి రోజుల సందర్భంగా వృథా ఖర్చు చేయకుండా సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గుణపాఠం తప్పదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్: హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మరోసారి సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు గట్టి గుణపాఠం చెబుతారని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి హెచ్చరించారు. ఆదివారం కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. అలాంటి నాయకుడిపై అనుచిత వాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాదిరెడ్డి, బండ నరసింహ, మైసిగారి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, జక్కుల మల్లేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ క్యాంపెనింగ్ కమిటీ మెంబర్ నరసింహారావు, పరశురాంగౌడ్, సదానంద, సాధుయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు

కుత్బుల్లాపూర్: సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కౌశిక్‌రెడ్డి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, సీఎంపై ఆయన చేసిన వ్యాఖ్యలను విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ , లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు కందడి సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కుమార్‌గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇబ్రహీం, జయభేరి గోపాల్‌రెడ్డి, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

మియాపూర్: డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఆదివారం కార్ కేర్ సర్వీస్ సెంటర్‌ను ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఎదగాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్‌రావు, నాయకులు గంగాధర్, ప్రసాద్, శివ, నరేష్, చందు పాల్గొన్నారు.



రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?

- వర్షాలతో గుంతలమయం
- వాహనదారులకు తప్పని తిప్పలు

చింతల్: ఇటీవల కురిసిన వర్షానికి ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. మరి కొన్ని చోట్ల రోడ్లు కుంగిపోతున్నాయి. ఐడీపీఎల్ నుంచి బాలానగర్‌కు వెళ్లే దారిలోని ఆదర్శనగర్ బస్టాప్ సమీపంలో గురుమూర్తి నగర్ తదితర బస్తీల నుంచి వచ్చే నాలా కల్వర్టు సమీపంలో వెళ్తుంది. కాగా ఈ బస్టాప్ సమీపంలో ఉన్న కల్వర్టుపై గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనదారులు వెళ్లేందుకు ప్రమాదకరంగా మారింది. బాలానగర్ నుంచి ఐడీపీఎల్ నర్సాపూర్ మాస్టర్ ప్రధాన రహదారి, జీడిమెట్ల గాంధీ నగర్ తదితర పారిశ్రామిక వార్డులకు చెందిన వాహనాలన్నీ ఇక్కడి నుంచి వెళ్లడంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. అదేవిధంగా గాజులరామారంలోని ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారడంతో అటుగా వెళ్లే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



గాజులరామారంలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లే రోడ్డు..



ఐడీపీఎల్- బాలానగర్ రోడ్డులో నాలా కల్వర్ట్ కుంగిన దృశ్యం



ఐడీపీఎల్ నుంచి బాలానగర్‌కు వెళ్లే రోడ్డులో ఆదర్శనగర్ బస్టాప్ వద్ద..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



చింతల్: ఆయా సబ్ స్టేషన్లలో పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేస్తున్నామని బోయిన్‌పల్లి ఏడీఈ శ్రీకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ ఐడీపీఎల్ సబ్ స్టేషన్ వండర్ ప్లాస్టిక్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్‌పీసీఐ బాలానగర్, సాక్షి ప్రింటింగ్ ప్రెస్, బాలానగర్ మెయిన్ రోడ్స్, వండర్ ప్లాస్టిక్స్, జై దుర్గా స్టీల్, రెడ్డి స్టీల్, హిందుస్థాన్ పెట్రోల్ బంక్ లైన్ తదితర ప్రాంతాలు, ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ రాజ్ ఫుడ్స్ ఫీడర్ పరిధిలో గిరి నగర్, టీడీపీ ఆఫీస్, శ్రీనివాస టవర్స్, గురుమూర్తి నగర్, ఏపీహెచ్‌బీ కాలనీ, విజయ్‌కృష్ణ అక్రేడ్, సౌజన్య నగర్, సుమిత్ర నగర్, బీజేఆర్ నగర్, రంగారెడ్డినగర్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఐడీపీఎల్ సబ్ స్టేషన్ సాక్షి యాజీసీ ఫీడర్ పరిధిలో ఎస్‌పీసీఐఈ, బాలానగర్, సాక్షి ప్రింటింగ్ ప్రెస్, స్టీల్ సప్లయర్స్, ఏపీ టెట్ టవర్స్, హోం స్టీల్స్, అగర్వాల్ స్టీల్స్, మెఘా ఇంజనీరింగ్ తదితర ప్రాంతాలు, మధ్యాహ్నం 2:30 నుంచి 4 గంటల వరకు ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ ఎల్అండ్‌టీ ఫీడర్ పరిధిలో గాంధీనగర్ మెయిన్ రోడ్డు, గాంధీ నగర్ పారిశ్రామికప్రాంతం, సీఐఈ గాంధీ నగర్, ఎల్ అండ్ టీ వేంకటేశ్వర, హెచ్ఎంటీ సబ్ స్టేషన్ శ్రీ సాయి కాలనీ ఫీడర్ పరిధిలో భగత్‌సింగ్ నగర్, గాంధీనగర్, శ్రీసాయి కాలనీ, రంగానగర్, చంద్రనగర్, చింతల్ తదితర ప్రాంతాలు, సాయంత్రం 4 నుంచి 5:30 గంటల వరకు ప్రాగాటూల్స్ సబ్ స్టేషన్ ఇండో స్వింగ్ ఫీడర్ పరిధిలో అస్‌బెస్టాస్ కాలనీ, రసూల్ ఫార్మా ఇండస్ట్రీస్ ఏరియా, ప్రగతి ప్యాక్, ఏబీ కాలనీ మెయిన్ రోడ్డు, రంగారెడ్డి నగర్, లాస్ట్ బస్టాప్, నెహ్రూ నగర్, ఐడీపీ గాంధీనగర్, ఐడీపీ కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలన్లి ఏడీఈ శ్రీకాంత్ కోరారు.